17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 10 జులై 2024 | పేజీలు 10

## కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కలిసిన గూడూరు ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో రెవిన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని కలసిన ఎంఎల్ఏ పాశిం సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల వేదిక కార్యక్రమంలో అనేక రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ అనేక విజ్ఞాపనలు అందాయని వాటి పరిష్కార దిశగా చోరువ చూపాలన్నారు. పలు సమస్యలపై కలెక్టర్ తో చర్చించడం జరిగింది. గూడూరు నియో జకవర్గంలోని పలు గ్రామాలలో తాగు నీరు, రోడ్లు, భూమి సమస్యలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్‌ని కోరడమైనది. సాధ్యమైనంత త్వరగా సమస్యలు అన్నిటినీ పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చిన తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్. ఎమ్మెల్యే వెంట టీడీపీ మైనారిటీ సీనియర్ నాయకులు చాంద్ బాషా, నాయకులు చెంచురామయ్య, సూళ్లూరుపేట నియోజకవర్గం నాయకులు డాక్టర్ శ్రీపతి బాబు పాల్గొన్నారు.



## పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించాలి

**అధికారులు పరిశ్రమలు తనిఖీ పర్యవేక్షణ ఉండాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పరిశ్రమలలో నిబంధనల మేరకు భద్రతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు పరిశ్రమల తనిఖీ ఎప్పటికప్పుడు చేపడుతూ పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలలో భద్రత చర్యలపై కలెక్టర్ సమీక్షించి, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు అమలు చేస్తూ ప్రమాదాల నివారణకు తరచూ సంబందిత అధికారులు సేఫ్టీ మెజర్మెంట్‌పై పరిశ్రమల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే అప్రమత్తం చేసి తప్పని సరిగా నిబంధనలు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఏ కేటగిరీ కింద 12మేజర్ యాక్సిడెంట్ హజార్డ్స్ పరిశ్రమలు, బి1 కేటగిరీ కింద 59 పరిశ్రమలు, బి2 కేటగిరీ కింద 48 పరిశ్రమలు ఉన్నాయని, వాటిని తనిఖీ చేసి మెరుగైన భద్రత ప్రమాణాలు అమలకు నోటీసులు ఇచ్చామని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్‌ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి చంద్రశేఖర్, జడ్ఎం, ఏపీఐఐసి స్పెషల్ జోన్ తిరుపతి విజయరత్నం, ఈఈ కాలుష్య నియంత్రణ మండలి అశోక్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.








## ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయండి

**క్లస్టర్ల వారీగా ఇచ్చిన పని దినాలను మరో పది రోజులలోపు పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



వివరాలు 8లో

## మద్యం రవాణా విక్రయాలపై తనిఖీలు చేపట్టాలి

**కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

వివరాలు 8లో




# నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి ప్రశంసనీయం

**చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలకసంస్థ పరిధిలో అభివృద్ధి ప్రశంస నీయంగా ఉందని చిత్తూరు ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు నగర పాలక సంస్థ కమిషనర్‌ను అభినందించారు. మంగళవారం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుని ఆయన కార్యాలయంలో సిబ్బం దితో సహ కలిశారు. కమిషనర్ చిత్తూరు నగరాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కమిషనర్ ఎంపీకి వివరించారు. మరింత అభివృద్ధి చేయాలని ఎంపీ కమీషనర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉచిత ఇసుక విధానాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మంగళవారం కుప్పంలో టిడిపి శ్రేణులు పాలాభి షేకం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక విధానంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని టిడిపి కుప్పం ఇంచార్జ్ పి.ఎస్ మునిరత్నం పేర్కొన్నారు. పేదల కల నెరవేరుస్తూ ఉచిత ఇసుక పాలసిని తీసుకొచ్చి జీఓ విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, పీఎస్ మునిరత్నం, వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ కుప్పం నియోజక వర్గ ప్రజలకు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. జగన అండ్ కో వేలాది కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. చంద్రబాబు నెల రోజుల్లోనే ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడంపై నియోజకవర్గం ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో పేదల సొంతింటి కల నేరవేరే అవకాశం ఉందన్నారు. నిర్మాణ రంగం ఊపందుకుంటుందన్నారు. ఉచిత ఇసుక విధానంతో సామాన్య ప్రజలకు భారీ ఊరట లభించిందన్నారు. వైసీపీ నాయకులు చేసిన ఇసుక అరాచకాల్లో పది లక్షల మందికి ఇల్లు కట్టించొచ్చని అంత దోపిడీ చేసారని అన్నారు. ఉచిత ఇసుక పేద ప్రజలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎలాంటి అవకత వకలకు చోటు లేకుండా విజిలెన్స్ పర్యవేక్షణ చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం, సిబిఎన్ కార్యదర్శి మనోహర్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజకుమార్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, ఏవి రవి, కుప్లైగిరరు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, తులసినాయనపల్లి మంజునాథ్ గౌడ, మంజునాథ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాగిరెడ్డిపల్లిలో నేను బడికి పోతా ర్యాలీ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నేను బడికి పోతా కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాబురెడ్డి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని ప్రభుత్వ పాఠ శాలల బలోపేతం కోసం ప్రభుత్వం అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్నారని 100శాతం బడి ఈడు పిల్లలు బడిలో చేరాలనేదే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులందరూ గ్రామం లో ర్యాలీ గా వెళ్లి బడికి నిలిచిపోయిన పిల్లలను బడికి వచ్చేలా చైతన్యపరిచి విద్య ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ,అంజప్ప,మాధవన్, గంగాధర్, రాజేష్, గ్రామస్తులు, తెలుగుదేశం నాయకులు భూపతి, శివ, కుమార్ రెడ్డి, రామచంద్ర, సుబ్రమణ్యం రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# నిరాశ్రయులకు నిత్యాన్నదానం

**తెలుగుదేశం నేత బొల్లినేని జగన్నాధం నాయుడు**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని రాచగున్నేరి గ్రామం మాజీ సర్పంచ్ ప్రముఖ వ్యాపారవేత్త నిరాశ్రయులకు నిత్య అన్నదాత మనసున్న మనిషి టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాధంనాయుడు ప్రతిరోజు నిరాశ్రయులకు నిత్యాన్నదానం కార్యక్రమంలో పాల్గొని, తన స్వయంగా తన చేతుల మీదుగా నిత్యం ప్రతిరోజు మధ్యాహ్నం తన షాపు దగ్గర ఒక పండగల పేదవాళ్లకు అన్నదానం చేస్తూ, నియోజకవర్గంలో వారు ప్రజల గుండెల్లో ఒక సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఆయన ఏ గ్రామానికి పోయిన ఆయన అభిమానులు ఉంటారు. అందుకే ప్రజల గుండెల్లో ఒక స్థానం సంపాదించుకున్న ఆయ నకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బొల్లినేనిబృందం అభిమానులు పాల్గొన్నారు.



# నిర్మాణ రంగాన్ని అభివృద్ధి చేయడమే సీఎం ఏకైక లక్ష్యం

**అందుకే ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలు చేసింది కూటమి ప్రభుత్వం**

**ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నిర్మాణ రంగాన్ని అభివృద్ధి చేయడం తో పాటు కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం జరిగిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని తీసుకొచ్చి అమలు నేపథ్యంలో మంగళవారం టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్తూరు పార్లమెంటు అధ్య క్షులు సిఆర్.రాజన్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్‌మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటిల, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృత జ్ఞతలు తెలియజేశారు. అనంతరం దగ్గు మళ్ళ ప్రసాదరావు మాట్లాడారు. పేదల కల నెరవేరుస్తూ ఎన్నికల మునుపు ఇచ్చిన హామీలను నెలరోజుల లోపే నెరవేర్చిన ఏకైక సీఎం చంద్రబాబు అని కొనియాడారు. పేదలు సొంతింటి కోసం పడుతున్న ఇబ్బందు లను ఉచిత ఇసుక అందించి ఆదుకున్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానం అమలు పరచడంతో ప్రజలు, భవన నిర్మాణ కార్మి కులు, కాంట్రాక్టర్లు చాలా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్మి కులకు ఉపాధి, భవన నిర్మాణ రంగానికి పూర్వవైభం వస్తుందని అన్నారు. గత ప్రభు త్వంలో ఇసుక ద్వారా వేలకోట్లు రూపా యలు వైసీపీ నాయకులు దండుకున్నారని దుయ్యబట్టిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పంచభూతాలను దోచుకునే విధంగా అప్పటి సీఎం జగన్మో హన్ రెడ్డి ప్రోత్సహించి ప్రజాస్వామ్య విలు వలను కాలరాసారని విమర్శించారు. తమది సంక్షేమ ప్రభుత్వం కాబట్టే రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నూతన ఇసుక పాలసీ ద్వారా ప్రజల కష్టాలను తీర్చా రని ఆయన వివరించారు. ప్రజలు ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని సద్వినియోగం చేసుకోవా లని కోరారు. అనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యే కూడా జగన్ మోహన్ మాట్లాడుతూ జీవో నెంబర్ 43ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలుపరిచిన తక్షణమే నియోజకవర్గ ప్రజ లకు ఉచిత ఇసుకను అందించడం చేసామ న్నారు. గత వైకాపా ప్రభుత్వం 50 వేల కోట్ల రూపాయల ఇసుకను పార్టీ నాయకులకు కార్యకర్తలకు కట్టబెట్టిందన్నారు. దాదాపు 98 లక్షల టన్నుల ఇసుకను ఇతర రాష్ట్రాల కు తరలించడం జరిగిందన్నారు. ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే అంటువ్యాధులకు అడ్డుకట్ట

**ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచండి.. కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి నగరపాలక సంస్థ, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రతి ఒక్కరూ మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే అంటు వ్యాధులు మన దరిచేరవని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని తిమ్మినాయుడు పాలెం, హరిజన వాడ, రెడ్డిగుంట, ఉప్పరపాలెం తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం తెల్లవారుజాము నుండీ పారిశుద్ధ్య పనులు, తాగునీటి సరఫరాను కమిషనర్ తనిఖీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా నగరపాలక సంస్థ తరపున ఎన్ని చర్యలు చేపట్టిన వాటికి ప్రజల సహకారం కూడా ఉండాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయని, మీ.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తద్వారా విషజ్వరాలు, అంటువ్యాధులకు కారణ మైన దోమలు, తదితరాలు పెరగకుండా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా ఇండ్ల వద్ద ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ప్రజలకు సూచించారు. వారంలో ఒక రోజు డ్రై డే పాటిం చాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేయగలమని ప్రజలు తమకు సహకరించాలని కోరారు. మురుగునీటి కాలువల్లో ఎక్కడా చెత్త ఉండకుండా, లార్వా పెరగకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలనీ సిబ్బందిని ఆదేశించారు. కాలువల్లో, గుంటలల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, మలేరియా మందులు పిచికారీ చేయాలని, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందికి చెప్పారు. నగరంలో ఎక్కడా త్రాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతీ ఉన్నారు.

# అన్నప్రసాదం తయారీ ఆధునీకరణకు చర్యలు :ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన, పరిశుభ్రమైన ఆహా రాన్ని అందించడానికి అన్నప్రసాద తయారీ విధానాన్ని ఆధునీకరించాలని దక్షిణ భారత దేశంలోని ప్రఖ్యాత చెఫ్‌లు, పాకశాస్త్ర నిపుణులు టీటీడీకి సూచించారు. శాఖాపర మైన సమీక్షా సమావేశంలో భాగంగా తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం లోని సమావేశ మందిరంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, దక్షిణ భారతదేశ అసోసి యేషన్ చెఫ్‌లతో కలిసి అన్నప్రసాదం, వంట శాలల ఆధునీకరణ తదితర అంశాలపై టీటీడీ ఈఓ జె శ్యామలరావు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదం రుచి, నాణ్యతను మెరుగు పరిచేందుకు ఏర్పాటు చేసిన ప్రముఖ వంటల తయారీ నిపుణుల కమిటీ నుండి పలు సూచనలు, సలహాలు ఆహ్వానించారు. అంతకుముందు ఈ కమిటీ మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రాన్ని సందర్శించి, అన్నప్రసాదా లు వడ్డించడం, నిల్వ చేయడం, శుభ్ర



పరచడం తదితర కార్యకలాపాలను పరి శీలించారు. టీటీడీ ప్రతి రోజు లక్షలాది మంది భక్తులకు అందిస్తున్న అన్న ప్రసాదా లను వారు అభినందించారు. అయితే రోజు రోజుకు పెరుగుతున్న అసంఖ్యాక భక్తుల అవసరాలకు అనుగుణంగా మాతృశ్రీ తరి గొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం లోని వంటశాలలను ఆధునీకరించాలని తెలిపారు. అనంతరం చెఫ్‌లు, పాకశాస్త్ర నిపుణులు తమ సూచనలను ఈవోతో పంచు కున్నారు. ఇందులో భాగంగా అన్నప్రసాద భవనంలో సేవలందిస్తున్న సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ద్వారా వృత్తి నైపుణ్యాన్ని పెంపొం దించడం, ఇన్ హౌస్ ల్యాబ్‌ల ఏర్పాటు చేసి, తనిఖీ చేయడం, ఆహార పదార్థాల పరిశు భ్రత, వ్యర్థ పదార్థాల నిర్వహణ, పరికరాల యాంత్రీకరణ, ఆహారాన్ని రుచికరంగా, వేగ వంతమైన పద్ధతిలో తయారు చేయడం, ప్రతి మూడు నెలల కోసారి ఫుడ్ అనలిస్ట్ వారి సూచనలను తీసుకోవాడం వంటి అనేక సలహాలు తెలిపా రు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లపై పక్కా ప్రణాళికను రూపొందించి, మరోసారి అన్న ప్రసాద కార్యకలాపాలపై ఆహార నిపుణులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించను న్నట్లు ఈఓ తెలిపారు. ఈ సమావేశంలో సిఈ నాగేశ్వరరావు, ఎస్‌ఈ2 జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈఓ రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శాస్త్రి, జిఆర్‌టి గ్రూప్ ఆఫ్ హోటల్స్ సీఈఓ విజయ్ విక్రమ్ కోటా, ప్రఖ్యాత చెఫ్, ప్రెసిడెంట్ – సౌత్ ఇండియా చెఫ్స్ అసోసియేషన్ డాక్టర్ దామోదరన్, చెఫ్ తిరులోగచందర్, ఇండియన్ క్యులినరీ ఇన్స్టిట్యూట్ –తిరుపతి హెడ్ చెఫ్ శీతారామ్ ప్రసాద్, కిచెన్ కన్సల్టెంట్స్ మరియు డిజైనర్ రితేష్ చౌదరి, దీపక్, నితీష్ పాల్గొన్నారు.

## వికలాంగ వృద్ధురాలికి వాకర్ పంపిణీ

గూడూరు రూరల్, మేజర్‌న్యూస్: గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గిరిజన కాలనీలో అనాధ వికలాంగ వృద్ధురాలికి వెలుగు సిసి ఆత్మకూరు శేషు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్‌అధ్యక్షులు ఆత్మకూరు సురేష్ చేతుల మీదుగా ఆ వృద్ధురాలికి వాకర్, పండ్లు పంపిణీ చేశారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు కూడా లేదని అందు వల్ల పింఛన్ కూడా రావడం లేదని ఆమె వాపోయింది. రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఇప్పించి పింఛన్ వచ్చేలా సాయం చేయాలని ఆమె కోరింది. స్పందించిన అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీల్ కుమార్, ఆర్డీఓ కిరణ్ కుమార్ లకు వివరించి సాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ పనబాక కోటేశ్వర రావు, బాలకృష్ణ తదితరులున్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని మాధవరాజు అన్నారు. కార్వేటినగరం మండలం టీకేయంపేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండిగ గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వాన్ని మించిన పుస్తకాలను బ్యాగు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రేఖ గ్రామస్తులు పాల్గొన్నారు.



## తల్లి బిడ్డ క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష వందన కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఆరోగ్యపరీక్షలు డాక్టర్ దివాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు గర్భవతులకు మీరు ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని కావలసిన పోషకాహారాలు తీసుకోవాలని సూచనలు సలహాలు ఇచ్చారు. అదేవిధంగా ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన కింద ప్రతి గర్భవతికి రెండు కానుపులకు రూ.5వేలకు చొప్పున మూడు విడతల్లో చెల్లిస్తుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు డాక్టర్లు పాల్గొన్నారు.





## వైసీపీ నేతకు రూ.50 వేలు ఆర్థిక సాయం

**కుప్పం, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ కుమారుడు గణపతిపై కొంతమంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అయితే టిడిపి అధికారంలోకి రాగానే వైసిపి నేత గణపతి పై దాడి చేశారని ఎమ్మెల్సీ భరత్ మున్సిపల్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ విషయాన్ని పార్టీ అధినేత జగన్ దృష్టికి తీసుకెళ్లగా గణపతి కుటుంబానికి తక్షణసాయంగా రూ.50వేలు చెక్కును అందజేసినట్లు వారు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ కేసులో జైలు శిక్ష



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లోని నల్లంగాడు గ్రామానికి చెందిన ఎం.దేవి (భర్త) దామోదరం అదే గ్రామానికి చెందిన ఎం.మధు వయస్సు 48 సంవత్సరాలు (తండ్రి) ఎం.చిన్నబ్బ ఇతనిపై 2014 సంవత్సరం సెప్టెంబర్ నెల 1న ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి కేసు విచారణ జరిపి చిత్తూరు ఫస్ట్ ఎడిజే కోర్టు జడ్జి రమేష్ పిపి లోకనాథరెడ్డి కేసును ప్రభుత్వం తరపున వాదించారు. ఫిర్యాదు ఎం.దేవికి తగున్యాయం చేసి ఎం.మధు ఈ కేసులో ఒకటిన్నర సంవత్సరం జైలు శిక్ష రూ.200లు జరిమానాను కోర్టు జడ్జి విధించారు. మధును మంగళవారం చిత్తూరు సబ్ జైలుకు తరలించడం అయినది. ఈ కేసును బంగారు పాల్యం కానిస్టేబుల్ సురేంద్రబాబు సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టి వారి ద్వారా సక్రమంగా చెప్పించినందుకు బంగారుపాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ లక్ష్మయ్య అభినందించారు.



## అంకాల పరమేశ్వరికి ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ పాల్గొన్నారు.

# ఎల్లప్పుడు ప్రజల్లో ఉన్నందుకే మళ్ళీ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**

**గైర్హాజరైన అధికారుల పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నందునే తనను రెండవ సారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన, ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పిటిసి విజయలక్ష్మి హాజరయ్యారు. ఎమ్మెల్యే ఆదిమూలం సభను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలన్నదే తన ధ్యేయం అన్నారు. ఇందులో భాగంగానే గత 14 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పనిచేసినట్టు ఆయన పేర్కొన్నారు.దీన్ని గుర్తించడం వల్లే మళ్లీ సత్యవేడు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా కొనసాగినప్పుడు ఎంతో మంది ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి అందించినట్టు ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలోనూ మౌలిక వసతులను మెరుగుపరచాల్సి ఉందన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలోనూ తాగునీరు, రోడ్లు, విద్యుత్తు అవసరాలు కీలకంగా మారిందన్నారు. వీటిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి పనిచేస్తే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. అలాగే తాను ఇటీవల చిన్నపాండూరు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినప్పుడు 14 మంది సిబ్బంది ఉన్న ఒకరు మాత్రమే ఉన్నారన్నారు. ఇటువంటివి మళ్లీ పునరావతం కాకుండా చూడాలని సంబంధిత వైద్యాధికారి అనితకు సూచించారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలను సంబంధిత ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. కొందరు డిఈ స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు కావడం పట్ల ఎమ్మెల్యే ఆదిమూలం అసంతృప్తి వ్యక్తం చేశారు.దీనిపై నివేదికను జిల్లా కలెక్టర్ పంపాలని ఎంపీడీవో చంద్రశేఖర్‌కు సూచించారు. ఈ నేపథ్యంలో జరిగిన వ్యవసాయ శాఖ చర్చలో ఏవో మురళి మాట్లాడుతూ ఉచిత భూసార పరీక్ష కార్యక్రమంలో 540 మట్టి నమూనాలను సేకరించామన్నారు. 50శాతం సబ్సిడీతో సూక్ష్మ పోషక ఎరువులను రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ చర్చలో డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ 75శాతం సబ్సిడీతో మొక్కజొన్న విత్తనాలను పాడి రైతులకు పంపిణీ చేస్తున్నట్టు సభ దృష్టికి తెచ్చారు. తమ గ్రామంలో 30 ఏళ్ల క్రిందట ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు తీగలు తుప్పు పట్టి పాడవడంతో తెగిపోయే పరిస్థితి వచ్చిందని, దీన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని జడేరి సర్పంచ్ బాబు సభ దృష్టికి తెచ్చారు.తమ గ్రామం మీదుగా పోతున్న ఆర్ అండ్ బి రోడ్డు ధ్వంసం కావడంతో గ్రామం లోపల వాహనాలు రావడంతో చిన్నపిల్లలు ప్రమాద బారిన పడుతున్నట్టు సర్పంచు శిరీష శ్రీనివాసరెడ్డి విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్డు స్థానంలో సిమెంటు రోడ్డు మంజూరు చేయడంతో పాటు 10 మురుగు కాలవ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బంగారమ్మకు ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**

కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహు కాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదగాలని వెలుగు సీసీ మల్లీశ్వరి కోరారు. మండలంలోని పేయనపల్లి, మొగరాలపల్లి పంచాయతీకి సంబంధించిన మహిళా సంఘాల సర్వసభ్య సమావేశం మంగళవారం పాపిశెట్టిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో జరిగింది. సిసి మాట్లాడుతూ బ్యాంకు రుణాలు, సంఘంలో రుణాలు తీసుకున్నప్పుడు సకాలంలో సభ్యులు చెల్లించాలన్నారు. మహిళలు స్వయం శక్తితో ఎదగాలనే లక్ష్యంతో బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసు కోవాలని వారు కోరారు. సంవత్సరానికి ఒకసారి ఈ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఇందులో ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావా దేవీల గురించి సభ్యులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేయనపల్లి, మొగరాలపల్లి పంచాయతీలో సుమారు 47 మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయని తెలిపారు. సర్పంచ్ సంగీత, మాజీ సర్పంచ్ హరి నాయుడు, జయచంద్ర నాయుడు,టీడీపీ నాయకులు రవిలతో పాటు సంఘమిత్రలు షకీలా, నాగభూషణం పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో అనర్హులకు పింఛన్లు పంపిణీ

**కల్లూరు, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో ప్రతి మండలంలో అనర్హులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పుట్టిన తేదీల సైతం మార్పు చేసి 60 సంవత్సరాలు నిండినట్లు గ్రామ సచివాలయ ఉద్యోగులు చూపించి ఆన్లైన్ నిర్వహించి జిల్లా కేంద్రానికి పంపి వితంతు, వృద్ధాప్య పెన్షన్లతోపాటు. దివ్యాంగులు కాకపోయినా దొంగ సదరన్ సర్టిఫికెట్లను పొంది సామాజిక పెన్షన్లు పొందుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో పులిచెర్ల మండలంలో 106 రామిరెడ్డి గారి పల్లి, గడ్డంవారి పల్లి, రేణుమాకులపల్లి పంచాయతీల్లో అధికంగా దివ్యాంగుల సర్టిఫికెట్లు పొంది గత ప్రభుత్వంలో సామాజిక పెన్షన్లు తీసుకోవడం జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్ అనిత కూడా దివ్యాంగుల సర్టిఫికెట్ పొంది పెన్షన్ పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అనర్హులకు పంపిణీ చేస్తున్న పెన్షన్లను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి తొలగించాలని ప్రజలు జిల్లా కలెక్టర్లు కోరుతున్నారు.

**CHANGE OF NAME**

**SHAIK KHADAR SAHEB** (Old Name) R/o, 27-136/1-2, Rahamath Nagar, Punganur, Chittoor DT AP Have Changed My Name as **SHAIK GHOUSE PEERA** (New Name), S/O SHAIK EMAMSAB



## వ్యాపార ప్రోత్సాహం దిశగా చర్యలు

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** వ్యాపార ప్రోత్సాహానికి తగిన చర్యలు సూచనలు అందించి తోడ్పాటు నివనున్నట్లు స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్ట్రార్, జిల్లా సహకార అధికారి ఎస్.లక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా సహకార కార్యాలయంలో తిరుపతి డివిజన్ పరిధిలోని ముఖ్య కార్యనిర్వహకణా అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన ఎరువులు వ్యాపారం చేసే విధానాన్ని తెలియజేశారు. పిఏసిఎస్ వ్యవహారాల కంప్యూటరీకరించుద్వార కామన్ సర్వీస్ సెంటర్ సిఎస్ సి సేవలు అందించే సేవల గురించి తెలియజేశారు. పెట్రోలు బంకులు ఏర్పాటు, జన ఔషది కేంద్రాలు పని తీరు ఎంపిఎఫ్‌సి గోడౌన్ల పై సమీక్షించారు. రసాయన ఎరువుల వ్యాపారంలో ప్రతి పిఏసిఎస్ తప్పనిసరిగా చేయాలని సూచించారు. సదరు వ్యాపారం చేయుటకు అవసరమైన లైసెన్సులు పొందుటకు లైసెన్సులు రెన్యువల్ చేయుటకు అవసరమైన సూచనలు ఇచ్చారు. అలాగే ఎరువుల వ్యాపారము చేయుటకు తగిన ట్రైనింగ్ ను కెవికె, ఏటీఎంఏ ద్వార ఇప్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎం మార్క్ ఫెడ్, తిరుపతి సహకార శాఖలోని సహాయ రిజిస్ట్రార్లు యం.వెంకటరమణ, డి.నాగభూషణం, బి. శివ శంకర్ నాయక్, పి.ఎన్.రవీంద్రనాథ్, పి. పెంచలయ్య హాజరయ్యారు.

## సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను వెంటనే అరెస్టు చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలును కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గతంలో తిరుమల అలిపిరి బాంబు బ్లాస్టింగ్ ఘటనలో వెంకటేశ్వర స్వామి దయవల్ల తప్పించుకున్నాడని, ఈసారి తప్పించుకోలేడని నోటికి వచ్చినట్లు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. నాగార్జున యాదవ్ కండ కావరంతో ముఖ్యమంత్రిని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికార దాహంతో నాగర్జున యాదవ్ నారా లోకేష్, నారా చంద్రబాబు నాయుడుతో సహా కుటుంబ



జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుకు ఫిర్యాదు చేస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్

సభ్యులపై అవాకులు చావాకులు పేల్చారని గుర్తు చేశారు. ఇప్పుడు నాగార్జున యాదవ్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వెంటనే నాగార్జున యాదవ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

## శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల మేజర్‌న్యూస్ :** తిరుమల శ్రీ వేంకటేశ్వరుడిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమరియా, జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీరావు, సినీ సంగీత దర్శకుడు విద్యాసాగర్, ప్రముఖ సినీ నటుడు గణేష్ వెంకట్రామన్‌లు వేర్వేరుగా స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అం దించగా ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## ప్రతిభ దివ్యాంగు విద్యార్థులకు డీఈవో అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ భవిత సెంటర్ విద్యార్థులు గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 28 మంది ప్రతిభ దివ్యాంగు విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ అభినందించారు. మంగళవారం బైరాగి పట్టెడలోని భవిత సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఫలితాలు సాధించిన 28 మంది దివ్యాంగ విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా డిఇవో మాట్లాడుతూ 10 ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చారని, 100% ఉత్తీర్ణత సాధించిన దివ్యాంగ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు మెమొటోలు, ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందించిన దాత ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు తహసున్నిసా బేగం మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా భవిత సెంటర్ దివ్యాంగ విద్యార్థులు పది ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులలో ప్రేరణ కలిగించడానికి సర్టిఫికెట్స్, మెమెంటోలు తమ ట్రస్టు ద్వారా అందజేశామని తెలిపారు. ఇది తమకెంతో సంతోషంగా ఉందని, దివ్యంగా విద్యార్థులు



మరింత ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కే బాలాజీ, మండల విద్యాశాఖ అధికారి బి భాస్కర్ నాయక్, ఎంజీఎం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ మురుగన్, వేమన విజ్ఞాన కేంద్రం ఫౌండర్ పి నాగార్జున, బాలోత్సవం అధ్యక్షులు నడ్డి నారాయణ, భవిత సెంటర్ ఉపాధ్యాయుని కే భవాని, ఎంజీఎం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు ఎం ముని, శారద, బండి మధుసూదన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు తొలగింపు

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** నగరంలో డ్రైనేజీ కాలువలపై ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం వేగంగా జరుగుతోంది. నగర కమిషనర్ డా. జె అరుణ మార్గనిర్దేశంలో నగరపాలక అధికారులు నగరంలో డ్రైనేజీ కాలువలను ఆక్రమించి వివిధ రకాల నిర్మాణాలు చేపట్టడాన్ని గుర్తించారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ -2024, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా మురుగునీటి కాలువల శుభ్రత కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతోంది. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలపై అడ్డంకులు ఉండడంతో కమిషనర్ సదరు అడ్డంకులు, ఆక్రమణలను తొలగించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సంతపేట, పాత బస్టాండ్ ప్రాంతాల్లో కాలువల ఆక్రమించడం, కాలువలపై చేపట్టిన నిర్మాణాలను పూర్తిగా తొలగించారు. పాత బస్టాండ్ పండ్ల మార్కెట్ వీధిలో కాలువలపై ఉన్న అడ్డంకులు తొలగించి కాలువల్లో పూడిక తీయించారు. సంతపేట రామకృష్ణ ఆశ్రమం వీధిలో కాల్వపై నిర్మించిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించారు. కార్యక్రమంలో ప్రణాళిక విభాగం అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



డ్రైనేజీ కాలుపై ఆక్రమనలను తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది

## తిరుమలలో ఇద్దరు దళారుల అరెస్ట్

**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమలలో అక్రమంగా గదులను తీసుకుని భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్న ఇద్దరు దళారులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీ టీటీ ఫుటేజీలో వీరు తరచూ గదులు తీసుకోవడాన్ని గుర్తించడంతో టీటీడీ విజిలెన్స్ అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. సీఐ సత్యనారాయణ కథనం మేరకు రెండు నెలల్లో 45 గదులు తీసుకున్నారు. భక్తుల ఆధార్ కార్డులతో టీటీడీని మోసం చేస్తూ గదులు పొందుతున్నట్లు గుర్తిం చారు. నిందితులను కృష్ణా జిల్లాకు చెందిన నాగ బ్రహ్మచారి, వరంగల్‌కు చెందిన వెంకటేశ్వర రావుగా గుర్తించారు. నిందితు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విలాసాలకు అల వాటుపడి తిరుమలలో భక్తులను మోసం చేస్తున్నట్లు గుర్తించారు. వీరి వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.



## టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే గురుజాల

**- - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** నగర పరిధిలో పూనేపల్లి వద్ద నిర్మించిన టిడ్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే, మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, టిడ్కో అధికారులతో కలిసి పూనేపల్లె వద్దనున్న టిడ్కో గృహాలను సందర్శించారు. గృహ సముదాయంలో గృహాలను, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. పెండింగ్ పనులపై టిడ్కో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2017-18లో పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఉద్దేశంతో టిడ్కో గృహాలకు శ్రీకారం చుట్టి పట్టాల పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం టిడ్కో సముదాయంలో 2వేల గృహాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేసి త్వరలోనే పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిన గృహాల్లోనూ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయించాలని టిడ్కో అధికారులు, గుత్తేదారులను ఆదేశించినట్లు చెప్పారు. గృహ సముదాయంలో ప్రజలకు మెరుగైన నీటి సరఫరా వ్యవస్థ, లైటింగ్, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కార్పొరేటర్లు, ఇతర నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



టిడ్కో ఇంళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ, సిబ్బంది తదితరులు



## కలెక్టర్‌కు తుడా సెక్రటరీ అభినందనలు

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** ఇటీవల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌కు తుడా సెక్రటరీ వెంకటనారాయణ అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో తుడా అదికారులు ఉన్నారు.

## మంత్రి అచ్చెంకు నేతలు అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తిరుపతి టిడిపి నేతలు అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి చిత్రపటం, పెద్ద ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి టిడిపి నేతలు, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, బుల్లెట్ రమణ, ఎస్వీఎం శ్రీధర్, విశ్వనాథ, జగన్నాథం రాజారాం, మణినాయుడు, రవితేజ నాయుడు టిడిపి నాయకులు మంత్రిని సత్కరించిన వారిలో ఉన్నారు.



## డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

**- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్**
**- రుయాలో డయేరియా బాధితులను కలెక్టర్ పరామర్శ**
**- మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాల తనిఖీ**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న (పాస్ మనోవికాస్) మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలో వసతి పొందుతున్న డయేరియా బాధితులను పరామర్శించి, వారికి మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాల డయేరియా బాదితులు ఉండే వార్డులను సందర్శించి వైద్య సిబ్బందికి సూచిస్తూ బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 16 మంది డయేరియా బాదితులలో ఇద్దరు మరణించారని, మిగిలిన వారి ఆరోగ్యం నిలకడగా ఉందని, వారికి స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అందులో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం స్విమ్స్ ఆసుపత్రికి తరలించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాలను ఎన్ జి ఓ ఆధ్వర్యంలో నడుస్తున్నదని తెలిపారు. ఈ ఆశ్రమంలో సుమారు 6 సంవత్సరాల నుండి 45 సం.. లోపు వయసు గల 72 మంది ఆశ్రయం పొందుతున్నారు. జూలై 6వ తేదీన మద్యాహ్నం అల్పాహారం తీసుకున్న తర్వాత ఆదివారం ఉదయం నుండి కొంతమందికి వాంతులు, విరోచనాలు అయిన వారికి మెట్రోజెల్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వారికి అందించడం జరిగిందని, అయినప్పటికీ వారికి డయేరియా కంట్రోల్ కాకపోవడం వలన వారికి మెరుగైన చికిత్స కోసం సోమవారం ఉదయం వారిని సదరు ఎన్జీఓ రుయా ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా డయేరియా నియంత్రణ కొరకు అనేక చర్యలు చేపడుతున్నా ఈ రోజు ఇలాంటి సంఘటన జరగడం చాల దురదృష్టకరం కలెక్టర్ అన్నారు. ఆశ్రమంలో ఉన్న మిగిలిన పిల్లలు కూడా డయేరియా బారిన పడకుండా వారికి ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకునే విధంగా అన్నిరకాల చర్యలు జిల్లా యంత్రాంగం చేపడుతోందని తెలిపారు.

**మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాల తనిఖీ**

స్థానిక పద్మావతి పురంలోని (పాస్ మనో వికాస్) మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు. మానసిక దివ్యాంగుల ఆదర్శ ప్రత్యేక పాఠశాలలో డయేరియా ప్రబలడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో త్రాగునీరు, వంటగదిని, పరిసరాలను పరిశీలించారు. ఆశ్రమంలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ తో శుభ్రపరిచి స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన ఆహారం వారికి అందించాలని ఆశ్రమ సిబ్బందికి తెలిపారు. ఆశ్రమంలోని ఇతర పిల్లలకు డయేరియా బారిన పడకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యులు అందుబాటులో ఉండేలా ఆదేశించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ నిశాంత్ రెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీహరి, రుయా సూపెరింటెండెంట్ రవి ప్రభు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల శాఖ అధికారి శ్రీనివాస్, ఆశ్రమ పాఠశాల జనరల్ సెక్రెటరీ బాలకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రుయా ఆసుపత్రిలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, పాస్ మనోవికాస్ కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్

## అడవుల్లో చొరబడ్డ స్మగ్లర్లను అడ్డుకున్న టాస్క్ ఫోర్స్

**- ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు కారు, రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం**

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** శేషాచల అడవుల్లో లభ్యమయ్యే ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలించేందుకు అడవుల్లో చొరబడ్డ స్మగ్లర్లను టార్చ్ పోర్ట్స్ పోలీసులు అడ్డుకున్నారు. మంగళవారం శ్రీవారి మెట్టు వైపు నుంచి శేషాచలం అడవుల్లోకి చొరబడుతున్న కొందరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అడ్డుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి వారి నుంచి కారు, రంపాలు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ మంగళవారం కళ్యాణీడ్యామ్ వైపు వెళ్లి శ్రీవారిమెట్టు వైపు కూంబింగ్ చేపట్టారు. ఆ సమయంలో నాగపట్ల సెక్షన్ పరిధిలో ఒక కారు నుంచి కొంత మంది వ్యక్తులు అడవిలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వీరిని పసిగట్టిన టాస్క్ ఫోర్సు పోలీసులు చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వారు పారిపోయే ప్రయత్నం చేయగా అందులో ఇద్దరిను పట్టుకున్నారు. వీరు తమిళనాడు వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన శక్తివేల్ (29), రాజేంద్రన్ చిన్నపయ్యన్ (53)లుగా గుర్తించారు. పట్టుబడిన వారిని విచారించగా, తిరుపతి సమీపంలోని అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరకడానికి అదే ప్రాంతానికి మేస్త్రీ రాజశేఖర్ తమను సమకూర్చాలని పోలీసులకు చెప్పుకొచ్చారు. వారి నుంచి కారు, రంపాలు, గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. పరారైన శెల్వ రాజ్, రాజశేఖర్, గోపి, శీను, గోవిందన్‌ల కోసం గాలిస్తున్నారు. అడవుల్లోని అన్ని ప్రాంతాల్లోనూ వారి కోసం జల్లెడ పట్టారు. పట్టుబడిన వారిపై టాస్క్ ఫోర్సు పోలీస్ స్టేషన్లో సీఐ సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, స్మగ్లర్లు అడవుల్లోకి వెళ్లి చెట్లను నరకకుండా సంరక్షించి, ముందస్తుగానే వీరిని పట్టుకోగలిగామని ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు.



## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి టీడీపీ నేతల ఘన స్వాగతం



ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలుకుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి మొదటి సారిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నియోజకవర్గనికి విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ కాన్వాయ్తో ఎయిర్పోర్ట్ నుంచి ఊరందూరుకి రావడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. నాయకులు అడుగున ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**
**- సబ్సిడీపై జనుము, జీలగ విత్తనాలు పంపిణీ**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం సత్యవేడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం జనుము, జీలగ విత్తనాల బ్యాగులను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటల సాగులో రైతులకు అవసరమైన విత్తనాలను,ఎరువులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే పంట పెట్టుబడు గాను రైతులకు ప్రతి ఏడాది 20 వేల రూపాయలను అందించాలన్న ఎన్నికల హామీ త్వరలో అమలు చేయడానికి కసరత్తు జరుగుతుందన్నారు.తద్వారా ఏ రైతు కూడా పంట సాగులో నష్టపోకూడదు అన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. వ్యవసాయ శాఖ ఏవో మురళి మాట్లాడుతూ పచ్చరొట్టె విత్తన పంపిణీలో భాగంగా జనుము, జీలగ విత్తనాలను 50 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో సబ్సిడీ పోను 10 కేజీల బ్యాగు 440 రైతులు చెల్లించాల్సిందన్నారు. మండలానికి జీలగ విత్తనాలు 130 క్వింటాళ్లు,జనుము 75 క్వింటాళ్లు ప్రభుత్వ కేటాయించింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పరమశివం, మురళి, నారాయణ, జనసేన బాలమురళీకృష్ణ, వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామీణ వ్యవసాయ అసిస్టెంట్లు స్వర్ణలత, పూర్ణచంద్ర, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్వీయూలో మొదలైన ఎన్నికల సందడి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం బోధినేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఐదు సంవత్సరాలకు నిర్వహించే ఎన్నికలకు వారం రోజుల కిందట ఎన్నికల అధికారి మహమ్మద్ షఫీ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇందులో భాగంగా కీలకమైన అధ్యక్షుడు సెక్రటరీ పదవులకు ముగ్గురు వ్యక్తుల చొప్పున తీవ్రమైన పోటీ నెలకొంది అధ్యక్షుడు ఎన్నికకు పోటీలో ఏ.గురుమూర్తి శంఖం, బి వెంకటేశ్వర్లు నిచ్చెన, గుర్రంకొండ శ్రీధర్‌కు సింహం గుర్తులను కేటాయించారు. ఈ ఎన్నికల్లో కార్యదర్శిగా పోటీలో నెల్లూరు సుబ్రహ్మణ్యం (సుబ్బు) గౌను, కాళహస్తి రవిచంద్ర గొడుగు, ఈ. చంద్రశేఖర్ గంట, గుర్తులను కేటాయించారు. ఎలాంటి ఎన్నికలు నిర్వహించకుండానే బోధనేతర సంఘం మహిళా ప్రతినిధిగా ఎం.కృష్ణకుమారి, ఎస్వీయు ఆరోగ్య విభాగం నుంచి ఆర్ ముత్యమేలు, వాచ్మెన్ విభాగం నుంచి మదనమోహన్ రెడ్డి, ఎస్వీయు క్యాంపస్ స్కూల్ నుంచి అమ్మని, ఎస్వీయూ నర్సరీ స్కూల్ నుంచి టి.సుదర్శనమ్మ తోపాటు 17 మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దూర విద్యా విభాగం నుంచి ప్రసాద్ బాబు లీలా కృష్ణారెడ్డిల మధ్య గట్టి పోటీ నెలకొని ఉంది. మొత్తం ఎస్వియూ క్యాంపస్లో దాదాపుగా 300 పైచిలుకుగా శాశ్వత బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ ఎన్నికలలో వారి ఓట్ల కోసం అధ్యక్ష, కార్యదర్శుల అభ్యర్థులు, ఈసీ మెంబర్ అభ్యర్థులు గత నాలుగు రోజులుగా తీవ్రంగా ప్రచారాలలో మునిగి తేలుతున్నారు. అయితే ఈ



సారి జరిగే ఎన్నికలలో నూతన అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కొంతమంది భావిస్తున్నట్లు సమాచారం. గతంలో వివిధ స్థానాలలో గెలుపొందిన అభ్యర్థులు తమకు ఎటువంటి సహాయ, సహకారాలు అందించలేదని, శాశ్వత విధులు నిర్వహించే సిబ్బంది ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఎటువంటి ఆదరణ చూపలేదని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల అప్పుడు చేసిన హడావుడి గెలిచిన తర్వాత నాయకులు చూపలేదని ఒక వర్గం వారు ఆరోపిస్తున్నారు. ఈసారి ఎన్నికలలో అధ్యక్ష కార్యదర్శులకు త్రిముఖమైన పోటీ తీవ్రస్థాయిలో నెలకొని ఉంది. వర్సిటీ వర్గాల్లో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. సాధారణ ఎన్నికలలో లాగానే ప్రస్తుతం ఎస్వీయూలో ఓటరు నాడిని ఎవరు గుర్తించలేని పరిస్థితిగా ఉంది. అయితే ఎస్వీయూలో ప్రచారంలో అభ్యర్థులు నిరంతరం పోటీ పడుతున్నట్లు కనిపిస్తుంది.



## జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్యే డా.నెలవల

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డా. ఎస్ వెంకటేశ్వర్ ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ కు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం,నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, దొరవారి సత్రం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు నెలవల రాజేష్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ను కలిసిన బలిజ సంఘం నాయకులు



ఎమ్మెల్యే గాలి బాను ని సన్మానిస్తున్న బలిజ సంఘ నాయకులు

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ను పుత్తూరు పట్టణ బలిజ సంఘం నాయకులు మంగళవారం తిరుపతిలోని ఎమ్మెల్యే స్వగృహమునందు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే చేతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శివ, కృష్ణయ్య, విక్కీ రాయల్, కనుములూరు హరి, రవికుమార్, బాబు, చిట్టిబాబు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యం స్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట శివాలయంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం అభిషేక పూజలు చేశారు. స్వామివారిని ప్రధాన అర్చకులు రవి శర్మ ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని హరోహర నామంతో జపించి పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు

# అనర్హులకు పింఛన్.. అధికారులకు టెన్షన్.!

**– ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న అధికారులు.**

**కుప్పం,మేజర్ న్యూస్:** : అనర్హులకు పింఛన్లు మంజూరు చేయడంతో ప్రభుత్వ ఖజానాకు గండిపడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి కార[illegible] అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో వ్యవహరించడమనేది బహిరంగ రహస్యం. కుప్పం నియోకవర్గంలో నాలుగు మండలాల్లోనీ ప్రతి పంచాయితి లో కూడా కూడా అనర్హులకు పింఛన్లు పొందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా అంగవైకల్యం ఉందంటూ డాక్టర్లు ధృవీకరించిన ధృవీకరణ పత్రాలు ప్రభుత్వానికి సమర్పించి నామమాత్రపు అంగవైకల్యం ఉన్న వారు కూడా అధిక శాతం అంగవైకల్యం ఉన్నట్లు పింఛన్లు పొందుతుండడం దీనికి సంబంధిత సచివాలయ సిబ్బంది, సదరన్ సర్టిఫికెట్లు మంజూరు చేసే డాక్టర్లు పూర్తిస్థాయిలో సహకరించినట్లు గుట్టు రట్టు అవుతోంది. ప్రస్తుత ప్రభుత్వం అనర్హులకు అందుతున్న సంక్షేమ పథకాలను గుర్తించాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సంబంధిత అధికారులు గత ప్రభుత్వంలో తాము చేసిన తప్పులను తామే బహిర్గతం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమదైన శైలిలో వికలాంగుల జాబితాలో పింఛన్లను ఎలాంటి అంగవైకల్యం లేని వారికి కూడా మంజూరు చేసిన ఘనత అప్పటి అధికార యంత్రంగానిది.ఇదే అధికారులు ప్రస్తుతం అన్నర్హులకు మంజూరు అవుతున్న సంక్షేమ పథకాలలో పింఛన్లను ప్రథమ ప్రాధాన్యతగా తీసుకొని అనర్హులను గుర్తించి ప్రజాధనాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది.అయితే అలాంటి అనర్హులు గత వై సి పి పార్టీ నాయకుల కుటుంబ సభ్యులు కావడం అలాంటివారిని అనర్హులుగా గుర్తించి పింఛన్లు ఆగిపోతే ఎక్కడ తాము రాజకీయ ఒత్తిళ్లకు గురవుతామోనని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవినీతి అక్రమాలను అణచివేయడంలో అందవేసిన చేయి. ఇదే క్రమంలో అనర్హులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలును రద్దుచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి పారదర్శక పాలనతో జనాదరణ పొందుతారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని కుప్పం ప్రజల విశ్వసిస్తున్నారు.

## కొటార్వేడు దళితవాడలో తాగునీటి సమస్య పరిష్కరించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కోటార్వేడు గ్రామపంచాయతీ పెద్ద హరిజనవాడ గ్రామంలో తాగునీరు మోటర్ పనిచేయడం లేదు, వీధిలైట్లు పనిచేయటం లేదు దాదాపు 17 రోజులు అయ్యింది, సంబంధిత పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా తీసుకోవడం లేదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దేవేంద్ర అన్నారు. అనంతరంసచివాలయంలో ఉన్న అధికారులు నందిని వినతి పత్రం అందజేశారు. తక్షణమే పరిష్కరించకపోతే గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సుమన్ పాల్గొన్నారు.

## యోగులపర్వతంలో అమ్మ పేరిట మొక్కలు నాటిన ప్రతాప్ స్వామీజీ



**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని యోగుల పర్వతంలో తన మాతృమూర్తి విజయమ్మ పేరిట మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమ్మ పేరిట మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తల్లిని పూజించినట్లే మొక్కను కూడా పూజించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులను పరిగణనలోకి తీసుకొని ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్, హరి, గణేష్ పాల్గొని మొక్కలు నాటారు.

# ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని పాపసముద్రం గ్రామ పరిధిలో మంగళవారం ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ చంద్ర మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్య హెల్త్ కార్డు ద్వారా 25 లక్షలు వరకు వైద్యం ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే



వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆయన ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే చంద్రబాబు ఆశయమని డాక్టర్ చంద్ర మహేష్ తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది . ఎండ తీవ్రత ఎక్కువగా కావడంతో ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు. ఎక్కువ త్రాగునీరు త్రాగడం వల్ల వడదెబ్బ బారి నుండి తమ కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్ర మహేష, కవిత, చంద్రశేఖర్, బుజ్జమ్మ, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాపురం గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో అబ్దుల్ రహీం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో గల చెత్తను చూసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచనలిచ్చారు. అనంతరం లింగాపురం గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. గ్రామంలోని తాగునీటి ట్యాంకును క్లోరినేషన్ చేయించి నీటి ట్యాంకు వద్ద గల వ్యర్థాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి : ఎమ్మెల్యే నెలవల

### - ఘనంగా ఎమ్మెల్యే విజయోస్తు సభ- ఎమ్మెల్యేకి నాయకుల అపూర్వ స్వాగతం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ అన్నారు. మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో విజయోస్తు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీకి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం కు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గజ మాల వేసి శాలువాలతో ఘన స్వాగతం పలికారు.విజయోస్తు సభ అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన పాలన అందించేందుకు గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీలు దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో ఎటు వంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.రానున్న రోజుల్లో గ్రామీణ రహదారులను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు, నివేశన స్థలాలు అందేలా చూడాలన్నారు.బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించి విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యా వైద్యం అందించేలా పని చేయాలని తెలిపారు. వానాకాలం సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రజా ఆరోగ్యం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకోసం గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలు చేపట్టాలని,అవసరమై ముందులు సమకూర్చాలని ఆదేశించారు. బాలింతలు, గర్భిణీలతో పాటు కిశోర బాలికకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా సక్రమంగా పౌష్టిక ఆహారం అందిస్తూ రక్తహీనతను నివారించాలని తెలిపారు. పారిశుద్ధ్యం లోపించకుండా మున్సిపాలిటీ గ్రామ పంచాయతీల అధికారులు ముందస్తుగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని అధికారులను వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఉయ్యాల ప్రవీణ్,ఎంపిపి పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,టీడీపి సీనియర్ నాయకులు శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణా రెడ్డి,నాయకులు శిరశనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి,పేరం రమేష్ నాయుడు, దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,నూతల పాటి ప్రసాద్ నాయుడు,దామెర ప్రసాద్ నాయుడు, సిద్దలయ్య నాయుడు, హరి నాయుడు, తాళ్ల యుగంధర్ గౌడ్, నల్రావుల లోకేష్ నాయుడు,కెవి నాయుడు, రాపూరు పరుశురాం, మేకపిల్ల వెంకటేష్ , మారాబత్తిన గురవయ్య అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత పోషకాహారం పంపిణీ.



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో. నిరుపేద గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రవి హోమ్ నీడ్స్ అధినేత రవికుమార్ దాతృత్వంలో నిరుపేద గర్భిణి స్త్రీలకు వెజిటేబుల్ రైస్, కోడిగుడ్డు, అరటి పండ్లు ను హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా పంపిణి చేశారు. డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత పది సంవత్సరాలుగా మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణి స్త్రీలకు క్రమం తప్పకుండా భోజనాలు ఏర్పాటు చేస్తున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దాతగా వ్యవహరించిన రవి హోమ్ నీడ్స్ అధినేత రవికుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా గర్భిణీ స్త్రీలు అందరూ కూడా తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగితే డయేరియా బారినపడకుండా ఉండవచ్చునని తల్లి,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండవచ్చని చెప్పారు. డాక్టర్ సలహా మేరకు మీరు అన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఉచిత డెలివరీ జరిగే అవకాశం ఉంది కాబట్టి మీరందరూ తగిన జాగ్రత్తలు తీసుకొని తల్లి బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి మా ఆసుపత్రి సిబ్బంది అందరి తరపున జే.వి.వి. కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, కటకం శ్రీనువాసులు, సుబ్బారావు, అశోక్, మస్తాన్, ఇబ్రహీం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు వారాహి అమ్మవారికి పంచమి పూజలు

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** శ్రీశ్రీశ్రీ విజయదుర్గ పీఠాధిపతుల వారి దివ్య ఆశీస్సులతో మన సత్సంగ నిలయంలో శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ఆషాడ శుద్ధ పంచమి తిథిని పురస్కరించుకుని శ్రీ విజయ దుర్గ అమ్మవారికి, శ్రీ వారాహి అమ్మవారికి విశేష రీతిలో పూజలు జరుపబడును. సాయంత్రం విశేష యాగంతో పాటు రాత్రి 12 గంటల జాములో వారాహి అమ్మవారి మూలమంత్ర సహిత సప్తమాతృకల హోమం మరియు సకల సూక్త సంపుటిత శ్రీ ధన వశంకరి వారాహి హోమం నిర్వహించబడును. కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు పేర్కొన్నారు.



## శ్రీకాళహస్తి ఎస్డీకే నగర్‌లో భారీ చోరీ

### - రూ.3.50 లక్షల నగదు, 40 సవర్ల బంగారం అపహరణ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని దక్షిణ కైలాసనగర్లో సోమవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఓ ఇంటి తాళాలను పగలగొట్టి బీరువాలో దాచిన రూ.3.50 లక్షల నగదు, 40 సవర్ల బంగారు ఆభరణాలను అపహరించుకుని పోయారు. టూ టౌన్ సిఐ రారాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. దక్షిణ కైలాస నగర్‌లోని ఓ అద్దె ఇంట్లో సిరాజ్ మిషా అనే మహిళ తన కుమారుడితో కలిసి నివాసం ఉంటోంది. ఆదివారం సాయంత్రం కుమారుడితో కలిసి చెన్నైలోని బంధువుల ఇంటికి వెళ్ళింది. ఈ నేపథ్యంలో పక్కాగా రెక్కీ వేసిన గుర్తుతెలియని దుండగులు సోమవారం అర్ధరాత్రి కట్టర్ల సాయంతో తాళాలను కత్తిరించి లోనికి ప్రవేశించారు. బీరువాలో దాచిన రూ.3.50 లక్షల నగదు, 40 సవర్ల బంగారాన్ని దోచుకుపోయారు. మంగళవారం ఉదయం సిరాజ్ మిషా ఇంటి తాళాలు తెరిచి ఉండడం చూసి స్థానికులు ఆమెకు సమాచారం అందించారు. చెన్నై నుంచి హుటాహుటిన ఎస్డీకే నగర్ కు చేరుకున్న సిరాజ్ మిషా ఇంట్లో చోరీ జరిగిందన్న విషయం తెలుకుంది. ఆ మేరకు టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆధారాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్ కూడా దుండగుల ఆచూకీ కోసం ప్రయత్నించింది. బాధితురాలు సిరాజ్ మిషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సీఐ రారాజు తెలిపారు.



బీరువాలో చెల్లాచెదురుగా పడిఉన్న దుస్తులు

## విజయానికి కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యతతో గుర్తింపునిస్తామని, త్వరలో జరిగే కార్పొరేషన్ ఎన్నికలకు కూటమి నేతలు నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మంగళవారం తిరుపతి కోపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్, టిడిపి మూడవ క్లస్టర్ ఇన్చార్జి పులిగోరు మురళీకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో 10,11,26,27,32 ఐదు డివిజన్లు, టిడిపి క్లస్టర్ ఇంచార్జీ బిజి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పార్లమెంటు కార్యాలయంలో 1,16,17,50 డివిజన్లు, చెన్నారెడ్డి కాలనీలో టిడిపి క్లస్టర్ ఇంచార్జీ పుష్పవతి ఆధ్వర్యంలో, టిడిపి క్లస్టర్ ఇంచార్జీ మునిశేఖర్ రాయల్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. జనసేన, తెలుగుదేశం, బిజెపిల మైత్రి పదేళ్లు ఉండాలని, పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో నడుచుకోవాలన్నారు. చిన్న చిన్న ఒడిదుడుకులు ఎదురైతే అందురూ సమన్వయంతో పరిష్కరించుకుని ముందుకు వెళ్లాలని కోరారు. ప్రతి ప్రజా సమస్యకు పెద్దపెట్ట వేస్తూ వాటిని పరిష్కరించడంలో ముందుంటామని స్పష్టం చేశారు. అఖండ మెజారిటీతో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేగా గెలవడంలో కూటమి నేతల కష్టం, ప్రజల అభిమానం జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణిని గజమాలతో ఆయా డివిజన్ల నాయకులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమలలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, కోడూరు బాలసుబ్రమణ్యం, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మహబూబ్ బాషా, మహేష్ యాదవ్, ఆనంద్ యాదవ్, చినబాబు బిజేపీ నాయకులు సామంచి శ్రీనివాస్, పొనగంటి భాస్కర్, వరప్రసాద్ జనసేన పట్టణ అధ్యక్షులు రాజా రెడ్డి, మధుసూదన్, ఆనంద్, నెలవాయి మురళీ, ఎస్వీఎం వెంకటేష్, సుధాకర్ రెడ్డి, భరణి యాదవ్, ఎన్డీఏ కూటమి నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వ్యక్తిపై దాడికి యత్నం : పోలీసులకు ఫిర్యాదు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ తెల్లనీళ్లపల్లికి చెందిన లేట్ చంద్రశేఖర్ కుమారుడు విష్ణువర్ధన్‌ను మంగళవారం సాయంత్రం సమయం లో అదే గ్రామానికి చెందిన పెద్దరెడ్డెప్ప రెడ్డి ,నడిపి రెడ్డెప్ప రెడ్డి, చిన్న రెడ్డెప్ప రెడ్డి, మనోజ్, విశ్వనాథ్ రెడ్డిలు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న విష్ణువర్ధన్‌ను ట్రాక్టర్‌తో గుద్ది చంపాలని ప్రయత్నించారు. విష్ణువర్ధన్‌పై మచ్చుకొడవళ్ళతో దాడికి యత్నించారని, కులం పేరుతో దూషించారని, చంపేస్తామని రావడంతో భయభ్రాంతులకు గురైన విష్ణువర్ధన్ గట్టిగా కేకలు వేయగా చుట్టు పక్కల పొలాలకు చెందిన వారు వచ్చి కపాడినట్లు బాదితుడు విష్ణువర్ధన్ తెలిపారు. ఈ సంఘటనపై బాదితుడు చౌడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు.



## దోపిడీ కేసులో నిందితులకు జైలు శిక్ష

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** దోపిడీ కేసులో ముగ్గురు నిందితులకు 5 సంవత్సరాల 6 నెలలు జైలు శిక్ష, 3000 రూపాయలు జరీమానా విధిస్తూ ఏఎస్జె కోర్ట్ జడ్జి మంగళవారం తీర్పు ఇచ్చారు. తమిళనాడు విల్లుపురం జిల్లాకు చెందిన సంగరాజు (36), తిరుపూర్ జిల్లాకు చెందిన దొరస్వామి (32), చెన్నై మెరీనా బీచ్ కు చెందిన కాజా మొహిద్దీన్ షాజహాన్ (29) తిరుపతిలో యాచుక వృత్తితో జీవనం సాగించేవారు. బాలాజీ లింకు బస్టాండు వద్ద మంగళం కు చెందిన అనీష్ యాత్రికులకు మొబైల్ కి చెందిన పరికరాలు విక్రయించేవాడు. 2023 అక్టోబర్ 11వ తేదీ రాత్రి 10:30 గంటలకు ఎవరో గుర్తు తెలియని ముగ్గురు మగ వ్యక్తులు ఇతని వద్దకు వచ్చి ఇతని వద్ద ఉన్న డబ్బులు, మొబైల్ ఆక్సిసోరీస్ ఇమ్మని బెదిరించి. ఇవ్వనని నిరాకరించినందుకు, వెంటనే వారి చేతులలో ఉన్న ఇనుప రాడ్డు, కత్తులు, బ్లేడ్ లతో పై వ్యక్తి పై దాడి చేసి, ఇష్టం వచ్చినట్లు తల ముఖము శరీరము పై కొట్టి, ముఖము మీద బ్లేడ్‌తో కోసేసినారు. రక్తపు మడుగులో ఉన్న అనీష్‌ను కిందకు తోసేసి, అతని వద్ద ఉన్న డబ్బుల, పర్సు, మొబైల్ ఆక్సిసోరీస్ ఉన్న బ్యాగును బలవంతంగా లాక్కొని అక్కడ నుండి పారిపోయినారు. మనీ పర్సులో 13,000, బ్యాగులో సుమారు 4000లు విలువచేసే మొబైల్ ఆక్సిసోరీస్ దోచుకెళ్లారు. వెంటనే సమాచారము అందుకున్న అప్పటి సీఐ అబ్బన్న తిరుపతి రుయా ఆసుపత్రిలో గాయపడిన వ్యక్తిని చేర్చి, అందించారు. కేసునమోదు చేసి నిందితులను 14-10-2023న అరెస్టు చేసి, వారి వద్ద నుండి కొంత చోరీ సొత్తు, దాడికి ఉపయోగించిన మారణాయుధాలను స్వాధీనం చేసుకుని చిత్తూరు పిఎస్‌జె కోర్ట్ నందు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. నిందితులపై నేరం రుజువు కావడంతో, న్యాయమూర్తి వారికి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ కేసు నిరూపణలో కృషి చేసిన దర్యాప్తు అధికారులు అబ్బన్న (అప్పటి అలిపిరి సీఐ), జయచంద్ర ఎస్సై, చిత్తూరు .కోర్ట్ ఏ.పీ.పీ. శైలజ, కోర్టు సిబ్బంది పీసీ ప్రభాకర్, హెచ్ సి .నాగరాజులను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు అభినందించారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయండి

**క్లస్టర్ల వారీగా ఇచ్చిన పని దినాలను మరో పది రోజులలోపు పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉపాధి హామీ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారీగా పని దినాలు చేపడుతున్న పనులు, తదితర అంశాలపై డ్వామా పిడి ఎన్.రాజశేఖర్‌తో కలసి ఏపిడిలు, ఏపిఓలతో సమగ్రంగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పని దినాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం కల పనులపై దృష్టి సారించాలని ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఫారం ఫాండ్స్ ,ఫీడర్ ఛానల్ పనులు, అమృత్ సరోవర్ పనులు, రోడ్డు ఫార్మేషన్, సప్లై ఛానల్ హార్టికల్చర్, ట్రెంచ్ వర్క్స్, బౌండరీస్, తదితర పనులకు సంబంధించిన అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ భాగంగా మొక్కల నాణ్యతను పరిశీలించేందుకు మండలస్థాయిలో ఉద్యానశాఖ అధికారి ఉపాధి హామీ అధికారులు సంయుక్తంగా నర్సరీలను తనిఖీ చేసిన అనంతరం రైతులు ఆ మొక్కల్ని వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మ్యాంగో ప్లాంటేషన్ ఎక్కువగా కలదని, కావున మొక్కల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబిలైజేషన్ ఎక్కువగా ఉండాలని వారికి పని దినాలు కల్పించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం యొక్క నియమ నిబంధనలను తప్పక పాటిస్తూ పనులను చేపట్టాలని, లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం తగదని 10 రోజులకు గాను క్లస్టర్ల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తరువాత ఈ అంశంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జూలై వరకు 40 లక్షలు పని దినాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 26,43,361 పని దినాలను కల్పిస్తూ 66 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, జూలై మాసాని గాను 16 లక్షల పది దినాలు పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని డ్వామా పిడి కలెక్టర్‌కు వివరించారు.

## నేడు చిట్టమూరుకు విచ్చేయనున్న
# గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్

**విజయోత్సవ ర్యాలీ, ప్రారంభోత్సవం, శంకుస్థాపన, అధికారులతో సమీక్షా సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి**

**కార్యక్రమాలను జయప్రదం చేయండి:గణపర్తి కిషోర్ నాయుడు.**



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో రెండోసారి విజయం సాధించిన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నేడు మొట్టమొదటి సారిగా చిట్టమూరుకు విచ్చేయనున్నారు. మండలానికి మొదటగా విచ్చేస్తున్న సందర్భంగా అంగరంగ వైభవంగా విజయోత్సవ ర్యాలీ, శంకుస్థాపన, ప్రారంభోత్సవం, అధికారులతో సమీక్షా సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తేదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు చిట్టమూరులోని గణపర్తి అన్నయ్య (సుబ్రహ్మణ్యం) నాయుడు స్మారక వనం నుండి ప్రారంభమయ్యే విజయోత్సవర్యాలీ పార్టీ కార్యాలయంకు చేరుకుని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, నూతన హంగులతో రూపుదిద్దుకున్న పార్టీ కార్యాలయాన్ని పున్యఃప్రారంభించి, అక్కడ నుండి మండల కార్యాలయాల వరకు విజయోత్సవ ర్యాలీ కొనసాగుతుందన్నారు.మండల కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రైతు సేవా కేంద్రం ప్రారంభోత్సవం,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి,సమస్యలపై వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు.అభివృద్ధి ప్రదాత, ఆపద్బాంధవుడు,ప్రజా ఆత్మబంధువు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విజయోత్సవ ర్యాలీలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి,పాల్గొని, కార్యక్రమాలను జయప్రదం చేయాలని కిషోర్ నాయుడు కోరారు.

# మద్యం రవాణా విక్రయాలపై తనిఖీలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మద్యం అక్రమ రవాణా, నిల్వ, సారా విక్రయాల జరగకుండా అధికారులు అప్రమత్తమైతే తనిఖీలు చేపట్టాలని ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్



ఛాంబర్ లో ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ, సెబ్ అధికారులతో కలెక్టర్ మద్యం అమ్మకాలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మద్యం అక్రమ నిల్వలు, సారా అమ్మకాలపై దృష్టి పెట్టి నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని తిరుపతి, ఓజిలి డిపోల నుండి 24 వాహనాల ద్వారా రవాణా చేస్తున్నామని వాటికి జిపిఎస్ ఏర్పాటు ఉన్నాయని, 240 ప్రభుత్వ మద్యం దుకాణాలకు, లైసెన్స్ పొందిన బార్లకు సరఫరా చేస్తున్నామని జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి జానకి రామ్ కలెక్టర్‌కు వివరించారు. మిథనాల్ యూనిట్లు 32 ఉన్నాయని తెలుపగా వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. గాజుల మాండ్యం వద్ద గల ఎస్వీఆర్ డిస్టిలరీ వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 2023 సం.కు గానూ 102, 2024 సం. కు గాను జూలై 8వ తేదీ వరకు 950 కేసులు వెరసి మొత్తం 1052 డిపీఎల్ కింద బుక్ చేయడం జరిగిందని, ఎన్ఫోర్స్మెంట్ నిరంతరం కొనసాగిస్తున్నామని జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి రాజేంద్ర తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు నిల్వలపై నియంత్రణ చర్యలు చేపడుతూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితిలోనూ ఉల్లంఘనలకు తావివ్వరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఓజిలి డిపో మేనేజర్ ఇంఛార్జి నాగ మల్లేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.

# చోరీకి గురైన నగదు, బంగారు, వెండి స్వాధీనం... నిందితుడు అరెస్టు





**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్‌పంచాయతీ ముస్లింవీధిలో బీడీ వ్యాపారం చేస్తున్న మహబూబ్బాషా ఇంటిలో ఆదివారం చోరీకి గురై 14 లక్షల 25 వేల రూపాయలు విలువచేసే బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదును స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్టు చేసినట్లు నగిరి డిఎస్పి సత్యనారాయణమూర్తి, సీఐ సత్య బాబు తెలిపారు. కార్వేటినగరం సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్వేటినగరం పంచాయతీ పాతసంత వీధికి చెందిన డంకా జాఫర్, మహబూబ్ బాషా కుటుంబ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పీలేరులో వివాహానికి వారి కుటుంబ సభ్యులందరూ వెళ్లారు. ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న 176 గ్రాములు బంగారం, 540 గ్రాముల వెండి, ఐదు లక్షల 40 వేల రూపాయలు నగదు అపహరించుకొని వెళ్ళిపోయాడు. నిందితుని ఫిర్యాదు మేరకు సమగ్ర విచారణ జరిపి నిందితున్ని స్థానిక బంగారమ్మ ఆలయం వద్ద అదుపులోకి, నిందితుని వద్ద నగదు వెండి బంగారు నగలు స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను అభినందించి వారికి రివార్డు అందజేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 16వ తేదీ సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఆనందనిలయం మొదలుకొని బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేస్తారు. స్వామివారి మూలవిరాట్టును పట్టువస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రపరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన పట్టువస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం ప్రారంభిస్తారు. అష్టదళ పాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116




## బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం

**- అతిక్రమిస్తే చర్యలు తప్పవు : అదుపు ఎస్పీ క్రైమ్ విమల కుమారి**

**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్:** మత్తు పదార్థాల నిర్మూలించడానికి పోలీసులు జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, ఇందులో భాగంగా బహిరంగ ప్రదేశాలలో ధూమపానం సేవించడం, విక్రయించడం అతిక్రమిస్తే జరిమానాలతో పాటు చర్యలు తప్పవని క్రైమ్ అదనపు ఎస్పీ విమల కుమారి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలోని సెనెట్ హాలులో జిల్లా ప్రోగ్రాం అధికారి పద్మావతి, డీఈవో శేఖర్, క్రైమ్ అదనపు ఎస్పి విమల కుమారి సంయుక్తంగా ధూమపాన నిషేధం పోస్టర్లను ఆవిష్కరించారు. అదనపు ఎస్పీ.విమల కుమారి మాట్లాడుతూపొగాకు నమిలి తినడం వల్లక్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని, కూలి పని చేసుకునే పేదవాళ్లు ఎక్కువగా అనారోగ్యం కారణంగా ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. చిన్న వయసులో మొత్తు పదార్థాలను అలవాటు చేసుకుని అనేక రోగాలు బరిన పడి కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేశారు.తెలిసి తెలియని చిన్న వయసులోనే ధూమపానం తాగే వారిని గుర్తించి అలాంటి వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళాశాలలు పాఠశాలలుకు సుమారు 100 మీటర్ల దూరంలో మత్తు పదార్థాలు విక్రయించే షాపులు ఉండకూడదనీ, బహిరంగ ప్రదేశాల్లో కూడా ధూమపానం చేయకూడదని తెలియజేశారు. మత్తు పదార్థాల నిర్మూలన చేయడానికి జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇకపై బహిరంగ ప్రదేశాలలో ధూమపానం సేవించిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై విచారణ

**- స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లో జరిగిన అవినీతి అక్రమాలను గుర్తించాం**
**- ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతి సాధ్యం:నరసింహ యాదవ్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హాయంలో ప్రజాధనాన్ని దోచుకున్న వారిపై విచారణ తప్పనిసరిగా జరుగుతుందని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. ఉచిత ఇసుక పాలసీతో రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని, పేదల సొంతింటి కల నెరవేర్చుతూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం అభినందినీయమని కొనియాడరు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ సిటీ నిధులతో చేపట్టిన కార్యక్రమాలలో అవినీతి జరిగిందని ఇప్పటికే గుర్తించామన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లలోనూ నాణ్యత లేకుండా వేశారని, మాస్టర్ ప్లాన్ రోడ్లకు సంబంధించి ఇప్పటికే 60 శాతంకు పైగా బిల్లులు చెల్లించినట్లుగా గుర్తించామన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల నాణ్యత లెక్కింపు కోసం ఇప్పటికే అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకొన్ని చోట్ల పనులు చేయకనే బిల్లులు పొందారని గుర్తించామన్నారు. శేషాచల అడవుల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా వెనుక ఉన్న ప్రజాప్రతినిధులు ఎవరనే విచారణ ప్రారంభమైందన్నారు. టీటీడీలో గత ప్రభుత్వ హాయంలో జరిగిన పనులపై కూడా విచారణలు చేయిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉట్ల సురేందర్ నాయుడు, చేజర్ల మనోహర చారి, కట్ట జయరాం యాదవ్, హేమంత్ కుమార్ యాదవ్, యశ్వంత్ రెడ్డి, మహేష్ చంగయ్య పాల్గొన్నారు.

## చియ్యవరం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**తొట్టంబేడు మేజర్న్యూస్:** మండలంలోని చియ్యవరం గ్రామ పంచాయతీ లో యువ నాయ కులు స్వచ్ఛందంగా వారి సొంత ఖర్చులతో హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు, అంగన్వాడీ పిల్లలకు పుస్తకాలు, పెన్సిల్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాగంగా బొజ్జల రిషితారెడ్డికి, మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు ఆధ్యర్యంలో గ్రామ నాయకులు, మహిళలు, మండల నాయకులు కర్పూర హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేసిన అనంతరం స్కూల్ వేదిక మీదకు ఉపాధ్యాయని, ఉపాద్యాయులు, సచివాలయ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది ఆహ్వానించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రీషితారెడ్డి మాట్లాడుతూ విద్యా సామాగ్రి అందజేసిన చియ్యవరం యువతకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామయ్య, మాజీ పాల సొసైటీ చైర్మన్ రావిళ్ళ మునిరాజా నాయుడు, తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి చెన్ను రాఘవులు యాదవ్, ఎస్సీ సెల్ నాయకులు సాలి రాజా, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య, జనసేన పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్, శంకరయ్య, వెంకటేష్, నరసింహులు, బాలాజీ, దామోదరం, వేమాలయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి మత్తులో యువకుల హల్‌చల్

**- నారాయణ విద్యాసంస్థ బస్సుపై రాళ్లతో దాడి**
**- భయాందోళనకు గురైన విద్యార్థినులు**
**- యువకులను అదుపులో తీసుకుని పోలీసుస్టేన్‌కు తరలింపు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** గంజాయి సేవించిన ఇద్దరు యువకులు మంగళవారం సాయంత్రం రోడ్లపై అడ్డుగా నిలిచి బీభత్సం సృష్టించారు. నారాయణ విద్యాసంస్థకు చెందిన బస్సును రాళ్లతో దాడి చేసి అద్దాలను పగలగొట్టారు. స్థానికులు, తిరుచానూరు పోలీసుల కథనం మేరకు నారాయణ విద్యాసంస్థలకు చెందిన బస్సు కళాశాలలో విద్యార్థినులను తీసుకొని రూట్ పై వారి ఇళ్ల వద్దకు చేర్చడానికి మంగళం బిటిఆర్ కాలనీ 16వ లైన్ వద్దకు చేరింది. అక్కడ పూర్తిగా గంజాయి మత్తులో ఉన్న బిటిఆర్ కాలనీకి చెందిన బాలు, మహేష్ అనే యువకులు బస్సుకు అడ్డుగా నిలిచారు. డ్రైవర్ కుమార్ బస్సు హారన్ మోగించాడు. బస్సు హారన్ మోగించడానికి తప్పుబడుతూ సమీపంలోని రాళ్లు చేత పట్టుకొని బస్సు అద్దాలపై విసిరారు. ఈ ఘటనతో బస్సులోని బాలికలు ఒక్కసారిగా బయోత్పాతానికి లోనై అరుపులు కేకలు పెట్టారు. నారాయణ విద్యాసంస్థల బస్సు డ్రైవర్ కుమార్ ను తన సీటు నుండి కిందకు లాగి ఇష్టం వచ్చినట్టు బట్టలు చిరిగేటట్టు కొట్టారు. స్థానికుల సమాచారంతో తిరుచానూరు మంగళం అవుట్ పోస్టు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఘర్షణ వాతావరణాన్ని పరిశీలించి చెదరగొట్టారు. బస్సులోనీ 25 మంది బాలికలను పోలీసులు వాళ్ల తల్లిదండ్రులతో చేర్చారు. గంజాయి మత్తులో విర్రవీగిన యువకులను, బస్సును తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనపై తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## ఇన్నోవేషన్ సెంటర్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** ఇన్నోవేషన్ సెంటర్ నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకొని తద్వారా ఇన్నోవేషన్ సమస్యలను పరిష్కరించుకోవాలని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్, ఉపకులపతి డి భారతి స్పష్టం చేశారు. ఇన్నోవేషన్, ఎంటర్ ప్రెన్యూర్షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఎక్స్పోజర్ అండర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మెంటార్ మెంటి స్కీం 2023 -24, స్పాన్సర్డ్ బై మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ప్రొఫెసర్ భారతి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ముఖ్య సందేశాన్ని వివరించారు. ప్రొఫెసర్, రిజిస్టర్ ఎన్.రజనీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఇన్నోవేషన్ లో ముఖ్యమైన సమస్యలు ఎలా అధిగమించాలో తెలియజేశారు. ప్రొఫెసర్ సుజాతమ్మ డీన్ స్కూల్ ఆఫ్ సైన్సెస్ మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నోవేషన్ సెంటర్స్ జ్ఞానాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రొఫెసర్ జి.రజిత కన్వీనర్ ఐఐసీ ముఖ్య లక్ష్యాన్ని వివరించారు. ఇందులో మెంటార్ ఇన్స్టిట్యూట్ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుండి ఐఐసి ద్వారా ఫైవ్ మెంటీ ఇన్స్టిట్యూషన్స్ గైడెన్స్, ముఖ్య సలహాలని పొందడం వల్ల స్టార్ రేటింగ్ పొందవచ్చని వివరించారు. ప్రొఫెసర్ నాగరాజు వైస్ ప్రెసిడెంట్ ఐఐసీ మెంటార్ మెంటి సమన్వయకర్త ఈ కార్యక్రమం ముఖ్యమైన లక్ష్యాన్ని, వ్యాపార



విస్తరణ, నమూనా అభివృద్ధి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ కాత్యాయని ఒక ఆలోచనని వ్యాపారీకరణ చేయడం ఆవిష్కరణ సంసిద్ధత సాంకేతిక వివరణ నిధుల ఏజెన్సీస్ ఇవన్నీయు ముఖ్యమైన ఇనోవేషన్స్ కి విజయవంతం చేయడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు. ప్రొఫెసర్ విద్యావతి ఉమెన్ బయోటెక్ ఇంకు బేషన్ ఫెసిలిటీ ఇంక్యుబేషన్ లో ఉన్న సులభతరమైన ప్రయోజనాలు, నిధుల వనరులు ప్రాముఖ్యత అవకా శాలు గురించి వివరించారు. జి లతా ఐఐసి ఉప కార్యదర్శి, డాక్టర్ వైశాలి మెంటార్ మెంటీ అధ్యక్షులు, డాక్టర్ రామకృష్ణ మెంటార్ మెంటీ ఉపాధ్యక్షులు, అలాగే సభలో పదిమంది సభ్యులు, కళాశాల లు సెవెన్ హిల్స్ కళాశాల, చైతన్య భారతి కళాశాల, అన్నమాచార్య ఫార్మసీ కళాశాల, వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, శ్రీవెంకటేశ్వర ఫార్మసి కళాశాల విద్యార్థులు రెండు రోజులపాటు జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు.

## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అవినీతిపై న్యాయ విచారణ జరపండి

**- పీఏ గుణశేఖర్ రెడ్డిని సస్పెండ్ చేసి విచారణ జరపండి**
**- సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత వైసీపీ ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కూడబెట్టిన అక్రమాస్తులు, సాగించిన అవినీతి, అక్రమాలపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ డిమాండ్ చేశారు. తాను అధికారంలోకి వస్తే గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపడతానని ప్రస్తుత ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలీస్, రెవెన్యూ, ఆలయం, ఇంకా పలు ప్రభుత్వ శాఖల అధికారులను దళారులుగా మలుచుకుని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సాగిచిన అవినీతి దందాకు హద్దే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడి, బడి, ఇసుక, మైనింగ్, భూ దందాలు చేయడానికే ఆయన ఎమ్మెల్యే అయినట్లు వ్యవహరించారని విమర్శించారు. అవినీతి ఎమ్మెల్యేలకు బిరుదులు కేటాయిస్తే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి 'అవినీతి చక్రవర్తి' అనే గొప్ప బిరుదివ్వచ్చని ఎద్దేవా చేశారు. జగన్న కాలనీల పేరిట వందల కోట్ల అవినీతి చోటు చేసుకుందనీ, మాజీ ఎమ్మెల్యే, ఆయన బంధువులు, అనుచరులు కలిసి రైతుల పొట్ట గొట్టారని ఆరోపించారు. ఆయన పీఏగా వ్యవహరించిన గుణశేఖర్ రెడ్డి షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించి పెద్ద ఎత్తున అక్రమాస్తులు కూడగట్టారనీ, ఆయనపైన కూడా విచారణ జరిపి ఉపాధ్యాయ విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత ఐదేళ్లలో భారీ ఎత్తున అవినీతి చోటు చేసుకుందనీ, ముఖ్యంగా వెండి నిల్వలు, కొనుగోళ్లు, నాగపడగల విషయంలో మాజీ ఎమ్మెల్యే అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా దిగిపోతూ కూడా రాజీవ్ నగర్ లో 16 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారనీ, ఆ భూమిని స్వాధీనం చేసుకోకుంటే తామే పేదల సమక్షంలో జెండాలు పాతి గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకటరత్నం కూడా మాజీ ఎమ్మెల్యే, ఆయన పీఏ అవినీతిపై విచారణ జరపాలని కోరారు. రైతు సంఘం జిల్లా నాయకుడు మోహన్ నాయుడు పాల్గొన్నారు.



## అల్లూరి సీతారామరాజు నగర్ వాసులకు అవగాహన

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం గుండెలగుంట పంచాయితీ అల్లూరి సీతారామరాజు నగర్ ఎస్టి కాలనీలో గత వారం రోజులుగా గ్రామంలో మూఢ నమ్మకాలతో 15 కుటుంబాలు వలస వెళ్లడం జరిగింది. కాలనీలో గంగమ్మ వేపమాను వెండి పోవడంతో గ్రామస్తులకు చెడు జరుగుతుందని మూఢ నమ్మకంతో కాలనీ వాసులు కొంతమంది గ్రామ మోదిలి వెళ్లిపోవడం జరిగింది. గత వారంలో గ్రామంలో వాతులు. పేదలు గ్రామస్తులకు రావడంతో దాంతో పాటు ఒక చిన్నారి ఒక మనిషి చనిపోయారు. దీంతో భయబ్రాంతులతో కొంతమంది గ్రామం వదిలి వెళ్లడం జరిగింది. అందుకు కారణంగా ప్రగతి సంస్థ సిబ్బంది ప్రభాకర్. రామచంద్ర గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో దగ్గర పైపులైను డ్యామేజ్ కావడం కారణంగా త్రాగు నీరు కలుషితం అవడం జరిగింది. ఆ నీళ్లను కొంతమంది గ్రామస్తులు త్రాగడం వలన వాంతులు. బేదులు అయినట్టు గుర్తించడం జరిగిందని మంగళవారం ఎమ్మార్వో. ఎంపీడీవో గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులుకు అవగాహన కల్పించారు. ఈ త్రాగినీటి సమస్యను పంచాయతీ సెక్రెటరీ వీఆర్వో ఎక్స్ సర్పంచ్ రెడ్డిపై చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రగతి సంస్థ ప్రభాకర్. పంచాయతీ కార్యదర్శి ఆనంద్, వీఆర్వో వెంకటేశ్వర్లు. విద్యుత్, సచివాలయం సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.



## అనాథ శవానికి అంత్యక్రియలు



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం,బంగారుపాల్యం మండలం, ప్రభుత్వ హాస్పిటల్లో గత మూడు రోజుల క్రితం, మొగిలి దగ్గర రోడ్డు ప్రమాదంలో శరీర భాగాలు వేరు వేరు కావడంతో ఒక వృద్ధుడు మరణించడం జరిగింది. బంగారుపాల్యం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐయు. లక్ష్మయ్య, ఎస్సై మల్లికార్జున్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ రామచంద్ర రెడ్డి ,హెడ్ కానిస్టేబుల్ ధనంజయ, కానిస్టేబుల్ ద్వారక, బంగారుపాల్యం ముస్లిం జేఏసీ ప్రెసిడెంట్ షేక్ ఫిరోజ్ అహ్మద్ (అన్ను) ఆధ్వర్యంలో తగ్గువారిపల్లి స్మశాన వాటికలో ఆ అనాథ శవానికి బంగారుపాళ్యం ముస్లిం జేఏసీ సోదరులు సొంత బంధువులై అనాథ శవానికి ఆత్మబంధువై వారు హిందూ సాంప్రదాయ పద్ధతిలో దహన సంస్కారాలు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ లాలు,ముస్లిం జేఏసీ కోశాధికారి షంషీర్, ముస్లిం జెఏసి, సభ్యులు రియాజ్ భాష(సేటు), ఫిరోజ్, సమీర్, మాలిక్, మొగిలి పంచాయతీ సెక్రెటరీ చంగల్రాయులు బంగారుపాళ్యం ముస్లిం జేఏసీ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా నగరం భాస్కర్ బాబు జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇంచార్జి వినుత. కోటా తండ్రి, పెద్దలు, రాజకీయ మేధావి , సౌమ్యుడు జనసేన సీనియర్ నాయకులు నగరం, భాస్కర్‌బాబు జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి. అమ్మవార్లను దర్శించుకున్నారు. జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గం. పట్టణమండల నాయకులు కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు. అనంతరం రేణిగుంట పట్టణంలో బస్టాండ్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం జనసేన పట్టణ ,మండల నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా రేణిగుంట పట్టణంలో బాలుర పాటశాల నందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు వాకాటి బాలాజీ, శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.



## వ్యవసాయ కళాశాలలో అమ్మ పేరుతో చెట్టు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏక్ పెడ్ మాకే నామ్ అభియాన్ (అమ్మ పేరుతో ఒక చెట్టు) కళాశాల ఆవరణలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో కలసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం వి రమణ ప్రారంభించార. కార్యక్రమంలో కళాశాలలోని మాంగో గార్డెన్‌లో వివిధ రకాల మామిడి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి శాంతి డాక్టర్ పి గణేష్ కుమార్ డాక్టర్ బి రమణమూర్తి డాక్టర్ పి కార్తీక్ రెడ్డి డాక్టర్ పి నాగిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేసే నయ దందాలు మొదలు పెట్టారని కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్య శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం దోపిడి విషయాన్ని తెలియజేస్తూ ఆర్ఐఓకి వినతి పత్రాన్ని అందజేసి దోపిడిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫీజుల నియంత్రణకు చట్టాన్ని గుర్తొస్తాయిలో అమలుచేసి దంధాను అడ్డుకోవాలని కోరారు. ఫీజుల నియంత్రణ విద్య చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల మానసిక ఒత్తిడిని తగ్గించాలని కోరారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఫీజులు దోపిడీని నియంత్రించాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే బాధితులు నావద్దకు రండి... మీకు న్యాయం చేస్తా

### ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ళ పాలనలో జగన్ అండ్ కో ఇసుక మాఫియా ద్వారా రూ.50 వేల కోట్ల అవినీతికి పాల్పడిందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఇసుకను బొక్కి జగన్, పెద్దిరెడ్డి ఖజానాలను నింపిన జేపి కంపెనీపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ భవన్లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్ తీసుకొచ్చిన ఇసుక పాలసీ కారణంగా భవన నిర్మాణరంగం పూర్తిగా కుదేలైందనీ, ఆ రంగాన్ని నమ్ముకున్న కార్మికులు కడుపు మాడ్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వీటన్నిటికీ చెక్ పెడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న ఉచిత ఇసుక పాలసీ పేద వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని హర్షం వ్యక్తం చేశారు. తద్వారా భవన నిర్మాణ రంగం పుంజుకుని కార్మికులు మూడు పూట్ల తిండి తినగలుగుతారని కితాబిచ్చారు. నేటి నుంచే నియోజకవర్గంలో ఉచిత ఇసుక పాలసీ అమలయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అందుకు తగ్గట్లుగా పారదర్శక ఇసుక విధానాన్ని అమలుపరిచేలా మైనింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా కాసా గార్డెన్ రెసిడెన్షియల్ స్కూలుకు కజారియా పరిశ్రమ సహకారంతో ఒక బ్లాక్‌ను నిర్మించి వినియోగంలోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఇకపై సోమవారం నుంచి శుక్రవారం వరకు స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో ప్రజలకు అందుబాటులో ఉంటాననీ, ప్రజలకు ఏకష్టం వచ్చినా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నేరుగా కలవచ్చని తెలిపారు. ప్రజలు ఇచ్చే అర్జీల కోసం ఓ సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులో ఉంచుతున్నామనీ, ఓటిపి సాయంతో సమస్య 48గంటల్లోగా పరిష్కారంహయ్యేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలానికి ఓ టిడిపి కార్యాలయం ఉంటుందనీ, అక్కడ ఒక పీఏను ఉంచి సమస్యలు తెలుసు కుంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి భూ బాధితులకు మూడు రోజుల సమయం ఇస్తున్నాననీ, వారందరూ వచ్చి నన్ను నేరుగా కలిస్తే వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఆలయంలో ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నామనీ, అన్ని శాఖలతో సమీక్షలు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం లేకుండా చేయడం కర్తవ్యంగా పెట్టుకున్నాననీ, పోలీసులు రౌడీ మూకల వెంట పడతారనీ, పోలీసులు కూడా పట్టించుకోకపోతే తానే స్వయంగా రంగంలో దిగుతానన్నారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌కు శాశ్వత భవనం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. టిడిపి నేతలు మునిరాజా నాయుడు, చెంచయ్యనాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యం

### ఉచిత ఇసుకతో పేదల ఇంటి కల నెరవేర్చిన ఘనత బాబుదే
### మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో అరాచకాలు అఘాయిత్యాలు చూసామని, ఎన్డీఏ కూటమి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పయనిస్తూ పేదల ఇంటి కలను ఉచిత ఇసుకను అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్పష్టం చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వాలంటీర్ల వ్యవస్థ లేకపోతే పింఛన్లు పంపిణీ జరగదని హేళన చేసిన వారే ముక్కున వేలేసుకునేలా ఒక్క రోజులోనే కూటమి ప్రభుత్వం 99 శాతం ఇచ్చామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువత నైపుణ్యాలను తెలుసుకొని వారి విద్యార్హతతో మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని స్కిల్ సెన్సెస్ చేయబోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 43 జీవో ద్వారా ఇసుక ఫ్రీ స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు గడవక ముందే ప్రజలకు ఇచ్చిన 5 హామీలతో పాటు సంక్షేమం కోసం కార్యాచరణ ప్రారంభించిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఇసుక ద్వారా వేలకోట్ల రూపాయలు వెనకేసుకున్నారని, ఒక్క జేపీ వెంచర్స్ నుండే రాష్ట్ర ప్రభుత్వానికి 800 కోట్ల రూపాయలు బకాయిగా ఉందన్నారు. ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేస్తూ పేరెంటి వారి కలను నిజం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు దంపూర్ భాస్కర్ యాదవ్, ఊట్ల సురేంద్ర నాయుడు, సురా సుధాకర్ రెడ్డి, కంకణాల రజనీకాంత్ నాయుడు, కరాటే చంద్ర, మన్యం శ్రీనివాసులు, ఆమదాల తులసిరామ్ పాల్గొన్నారు.



## ఉచిత ఇసుక విధానంతో నెరవేరనున్న సొంత ఇంటి కల

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేదవారి సొంత ఇంటి కల నెరవేరాలన్న దృఢ సంకల్పంతో ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి అమల్లోకి తేవడం హర్షింపదగ్గ విషయమని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుశాల కిషన్ చంద్, టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బట్టే చాణిక్య ప్రతాప్ లుఅన్నారు. వెదురుకుప్పంలో మంగళవారం ఉచిత ఇసుకా విధానాని అభినందిస్తూ విలేకరుల సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ అయిదు సంవస్సరాల్లో వైసీపీ ఇసుక దోపిడి పాలసీ విధానానికి చరమగీతం పాడుతూ, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు చేయూత అందిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం మరియు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జీవో నెంబర్ 43 ద్వారా ఉచిత ఇసుక



విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇది పేద వర్గాల వారికి శుభపరిణామం అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం2019 లొ ప్రవేశ పెట్టిన ఇసుక విధానం ద్వారా ఇసుక టన్ను వేల 5000 నుంచి 6000 పలికిందన్నారు దీంతో నాయకులు దోచుకోవడానికి ఉపయోగపడి, నిర్మాణ రంగం పూర్తిగా చతికల పడిందన్నారు. ఇటువంటి పరిణామాలను గమినించిన చంద్రబాబు నాయుడు మళ్ళీ తెలుగు దేశం ప్రభుత్వం వస్తనే ఉచిత ఇసుక పాలసీ తీసుకొస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల వాగ్దానాన్ని నిజం చేస్తూ ఉచిత ఇసుక విధానం అమల్లోకి తేవడం జరిగిందని గుర్తు చేశారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల పేద, మధ్య తరగతి సొంత ఇంటి కళ సాకారం జరగనున్నది అని, అదేవిధంగా నిర్మాణ రంగం ఆర్థికంగా పుంజుకొని, వేలాది మందిఉపాధి కి బాటలు వేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఇటువంటి విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రాకు కృతజ్ఞతలు తెలియజేశారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ ప్రజలు తమకు దగ్గరగా ఉన్న చిత్తూరు డివిజన్ దిగువ మాసపల్లి, పాలూరు, తిరుపతి మైనింగ్ డివిజన్లో నాగలాపురం, పిచ్చాటూరు ప్రాంతాలకు సొంత వాహనాల్లో గాని, బాడుగ వాహనాల్లో గాని వెళ్లి సరిపడా రికార్డులను అందజేసి తెచ్చుకోవచ్చునని వారు తెలియజేశారు. గంగాధర్ నెల్లూరు మండలంలో ముఖాలతూరు, వేల్కూరు, కొట్ర కోన, కాలిజవేడు లలో ఇసుక లభిస్తుందన్నారు. సమావేశంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ బి హనుమంత్ రెడ్డి, టిడిపి యువ నాయకుడు ఎద్దుల విక్రం రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.